https://teluguislam.net



# తరావీహ్ నమాజు

**48వ అంశం:** తరావీహ్ నమాజు గతంలో జరిగిన చిన్నపాటి పాపాల మన్నింపుకు దోహదపడుతుంది.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ قَامَ رَمَضَانَ إِيْمَانًا إِحْتِسَابًا غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ رواه البخاري[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయితే రమజాన్ మాసంలో విశ్వాసంతో, పుణ్యాన్ని సంపాదించే ఉద్దేశ్యంతో (నఫిల్) నమాజులు చేస్తాడో అతని వెనకటి పాపాలన్నీ మన్నించ బడతాయి. (బుఖారీ)[1]

**49వ అంశం:** ఖియామె రమజాన్ లేక తరావీహ్ నమాజులనేవి ఇతర నెల ల్లోని తహజ్జుద్ లేక ఖియాముల్లైల్‌కు మారుపేర్లు

**50వ అంశం:** నమాజె తరావీహ్ (లేక తహజ్జుద్)లో మస్నూన్ రకాతులు ఎనిమిది మాత్రమే, మస్నూన్ కాని (నఫిల్) రకాతులకు ఓ పరిమితి అంటూ లేదు, అవి ఎన్నయినా చేసుకోవచ్చు!

عَنْ أَبِي سَلْمَةَ بْنِ عَبْدُ الرَّحْمٰنِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ سَأَلَ عَائِشَةَ؟ كَيْفَ كَانَتْ صَلَاةُ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي رَمَضَانَ؟ فَقَالَتْ: مَا كَانَ يَزِيْدُ فِي رَمَضَانَ وَلَا فِي غَيْرِهِ عَلَى إِحْدَى عَشَرَةَ رَكْعَةً يُصَلِّي أَرْبَعًا فَلَا تَسْأَلُ عَنْ حُسْنِهِنَّ وَطُوْلِهِنَّ ثُمَّ يُصَلِّي أَرْبَعًا فَلَا تَسْأَلُ عَنْ حُسْنِهِنَّ وَطُوْلِهِنَّ ثُمَّ يُصَلِّي ثَلَاثًا متفق عليه[2]

హజ్రత్ అబూ సల్మా బిన్ అబ్దుర్రహ్మాన్ (రజి) ఆయిషా (రజి. అన్హా)ను "రమజాన్ నెలలో రాత్రిపూట దైవప్రవక్త (సల్లం) ఎన్ని రకాతుల నమాజు చేసేవారు?" అని అడిగారు. అందుకామె సమాధానమిస్తూ, "దైవప్రవక్త (సల్లం) రమజాన్‌లో గాని, ఇతర నెలల్లో గాని రాత్రిపూట నమాజు పదకొండు రకాతుల కంటే ఎక్కువ చేసేవారు కాదు. ముందు నాలుగు రకాతులు చేసేవారు. వాటిని చెప్పలేనంత సుదీర్ఘంగా, చక్కగా నెరవేర్చేవారు. తర్వాత మళ్లీ నాలుగు రకాతులు చెప్పలేనంత సుదీర్ఘంగా, సుందరంగా చేసేవారు. తర్వాత (చివర్లో) మూడు రకాతులు విత్ర్ చేసుకునేవారు. (బుఖారీ-ముస్లిం)[2]

---

1) జుబైదీగారి సహీహ్ బుఖారీ సంక్షిప్తం 35వ హదీసు

2) అల్లూలు వల్ మర్జాన్, మొదటి సంపుటి 426వ హదీసు

https://teluguislam.net



**51వ అంశం:** తరావీహ్ నమాజు సమయం ఇషా తర్వాత నుండి ఉషోదయం వరకూ ఉంటుంది

**52వ అంశం :** తరావీహ్ నమాజు రెండేసి రకాతుల చొప్పున చేయటం శ్రేష్ఠమైన పద్ధతి

**53వ అంశం:** ఒకే ఒక రకాత్ విత్ర్ నమాజ్ చేయటం కూడా మస్నూన్ పద్ధతే.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُصَلِّيْ فِيْمَا
بَيْنَ أَنْ يَفْرُغَ مِنْ صَلَاةِ الْعِشَاءِ إِلَى الْفَجْرِ إِحْدَى عَشْرَةَ رَكْعَةً يُسَلِّمُ مِنْ كُلِّ
رَكْعَتَيْنِ وَيُوْتِرُ بِوَاحِدَةٍ ۔ متفق عليه

హజ్రత్ అయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఇషా నమాజు ముగించుకున్న తర్వాత నుంచి ఉషోదయం వరకు మధ్యలో పదకొండు రకాతుల నమాజ్ చేసేవారు. ప్రతి రెండు రకాతుల తర్వాత సలాం చేసి నమాజ్ ముగించేవారు. ఆ తర్వాత పూర్తి నమాజును ఒక రకాత్‌తో విత్ర్ (బేసి) చేసేవారు. (బుఖారీ-ముస్లిం)★

**54వ అంశం :** దైవప్రవక్త (సల్లం) తన అనుచరులకు కేవలం మూడు రోజులు మాత్రమే సామూహికంగా తరావీహ్ నమాజు చేయించారు.

**55వ అంశం:** స్త్రీలు కూడా మస్జిద్‌కు వెళ్ళి తరావీహ్ నమాజు చేయవచ్చు

عَنْ أَبِيْ ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: صُمْنَا مَعَ رَسُوْلِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَمْ
يُصَلِّ بِنَا حَتّٰى بَقِيَ سَبْعٌ مِنَ الشَّهْرِ فَقَامَ بِنَا حَتّٰى ذَهَبَ ثُلُثُ اللَّيْلِ ثُمَّ لَمْ يَقُمْ بِنَا
فِي السَّادِسَةِ وَقَامَ بِنَا فِي الْخَامِسَةِ حَتّٰى ذَهَبَ شَطْرُ اللَّيْلِ فَقُلْنَا:
يَارَسُوْلَ اللهِ! لَوْ نَفَّلْتَنَا بَقِيَّةَ لَيْلَتِنَا هٰذِهِ؟ فَقَالَ: إِنَّهُ مَنْ قَامَ مَعَ الْإِمَامِ حَتّٰى
يَنْصَرِفَ كُتِبَ لَهُ قِيَامُ لَيْلَةٍ ثُمَّ لَمْ يُصَلِّ بِنَا حَتّٰى بَقِيَ ثَلَاثٌ مِنَ الشَّهْرِ فَصَلّٰى
بِنَا فِي الثَّالِثَةِ وَدَعَا أَهْلَهُ وَنِسَاءَهُ فَقَامَ بِنَا حَتّٰى تَخَوَّفْنَا الْفَلَاحَ، قُلْتُ لَهُ:
وَمَا الْفَلَاحُ؟ قَالَ السُّحُوْرُ. رواه الترمذي (صحيح)

హజ్రత్ అబూ జర్ (రజి) కథనం : (రమజాన్ నెల ప్రారంభం కాగానే) మేము దైవప్రవక్త (సల్లం)తో పాటు ఉపవాసమున్నాం. మొదట్లో ఆయన మాకు తరావీహ్ నమాజు చేయించలేదు. ఆఖరికి రమజాన్ మాసంలో ఇంకా ఏడు రోజులు మిగిలి ఉండగా 23వ

★ సహీహ్ ముస్లింలోని ప్రయాణీకుల నమాజ్ ప్రకరణం

https://teluguislam.net



తేదీన మూడోవంతు రాత్రి గడచిపోయిన తర్వాత ఆయన మాకు తరావీహ్ నమాజు చేయించారు. 24వ తేదీ రాత్రి దైవప్రవక్త (సల్లం) తరావీహ్ చదివించలేదు. 25వ తేదీన అర్ధరాత్రి దాటిన తర్వాత తరావీహ్ నమాజు చేయించారు. అప్పుడు మేము ఆయనకు "దైవప్రవక్తా! రమజాన్ మాసపు ఇతర రాత్రుల్లో కూడా మీరు మాకు నఫిల్ నమాజు చేయిస్తే బాగుంటుంది" అని విన్నవించుకున్నాం. అందుకాయన "ఎవరయితే ఇమాము నమాజు ముగించేవరకూ అతనితో పాటు నమాజు చేస్తారో (అంటే సామూహికంగా తరావీహ్ నమాజు చేస్తారో) వారి కొరకు ఆ రాత్రంతా నమాజు చేసినంత పుణ్యం (లభించినట్లు) నమోదు చేయబడుతుంది" అని చెప్పారు.

ఆ తర్వాత ఆయన మాకు తరావీహ్ నమాజు చేయించలేదు. ఆఖరికి మూడు రోజులు మిగిలి ఉండగా ఆయన మూడోసారి ఇరవై ఏడో తేదీ రాత్రి మాకు తిరిగి తరావీహ్ నమాజు చేయించారు. ఈసారి ఆయన తన ఇంటి వారిని, తన సతీమణుల్ని కూడా పిలుచు కొని వచ్చారు. ఆ రోజు నమాజు చేస్తున్నప్పుడు మాకు 'సాఫల్యం' అయిపోతుందేమోనన్న భయం కలిగింది.

నేను సందేహపడుతూ అబూజర్ర్ గారిని "సాఫల్యం అంటే ఏమిటి?" అని అడిగాను. అందుకాయన "సహ్రీ (వేళ)" అని చెప్పారు. *(తిర్మిజీ-సహీహ్)*[1]

**56వ అంశం :** ఒకటి, మూడు, ఐదు రకాతుల విత్ర్ నమాజు చేయటం మస్నూన్ పద్ధతి

عَنْ أَبِىْ أَيُّوْبَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (اَلْوِتْرُ حَقٌّ عَلَى كُلِّ مُسْلِمٍ فَمَنْ أَحَبَّ أَنْ يُوْتِرَ بِخَمْسٍ فَلْيَفْعَلْ وَمَنْ أَحَبَّ أَنْ يُوْتِرَ بِثَلاَثٍ فَلْيَفْعَلْ، وَمَنْ أَحَبَّ أَنْ يُوْتِرَ بِوَاحِدَةٍ فَلْيَفْعَلْ) رواه ابوداود والنسائى وابن ماجه[2]

హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: విత్ర్ నమాజ్ చేయటం ప్రతి ముస్లిం బాధ్యత. ఇష్టమయిన వాళ్లు ఆ నమాజు ఐదు రకాతులు చేసుకోవచ్చు లేదా మూడు రకాతులు చేసుకోవచ్చు లేదా ఒక్క రకాతు అయినా చేసుకోవచ్చు. *(అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా)*[2]

**57వ అంశం :** ఒకేసారి చివర్లో తషహ్హుద్, సలామ్‌లతో మూడు రకాతులు విత్ర్ నమాజ్ చేయటం మస్నూన్ (దైవప్రవక్త సంప్రదాయం)

**58వ అంశం** మొదటి రకాతులో 'అలా' సూరా, రెండో రకాతులో 'కాఫిరూన్' సూరా, మూడో రకాతులో 'ఇఖ్‌లాస్' సూరా పఠించటం సంప్రదాయం.

---

1) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ గ్రంథం మొదటి సంపుటి 646వ హదీసు
2) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 1260వ హదీసు

https://teluguislam.net



وعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَانَ يَقْرَأُ فِي الْوِتْرِ بِسَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى، وَفِي الرَّكْعَةِ الثَّانِيَةِ: قُلْ يَاأَيُّهَا الْكَافِرُونَ، وَفِي الثَّالِثَةِ: قُلْ هُوَ اللهُ أَحَدٌ، وَلاَ يُسَلِّمُ إِلاَّ فِي آخِرِهِنَّ. رواه النسائي[1] (صحيح)

హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) విత్ర్ నమాజులోని మొదటి రకాతులో 'సబ్బిహిస్మ రబ్బికల్ ఆలా' సూరా, రెండో రకాతులో "ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్" సూరా, మూడో రకాతులో 'ఖుల్ హువల్లాహు అహద్' సూరా పఠించేవారు. (మూడో రకాత్) చివర్లోనే సలాం చేసి నమాజ్ ముగించేవారు.

*(నసాయి-సహీహ్)*[1]

**59వ అంశం:** విత్ర్ నమాజును మగ్రిబ్ నమాజు మాదిరిగా రెండు తషహ్హుద్‌లు చేసి చివర్లో సలాంతో నమాజ్ ముగించటం సరైన పద్ధతి కాదు

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: لاَ تُوتِرُوا بِثَلاَثٍ أَوْتِرُوا بِخَمْسٍ أَوْ بِسَبْعٍ وَلاَ تَشَبَّهُوا بِصَلاَةِ الْمَغْرِبِ. رواه الدار قطني[2]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: విత్ర్ నమాజును (మగ్రిబ్ నమాజు మాదిరిగా) మూడు రకాతులు చేయకండి. దానికి బదులు ఐదు లేక ఏడు రకాతులు చేయండి. విత్ర్ నమాజు మగ్రిబ్ నమాజును పోలినట్లు (రెండు తషహ్హుద్‌లతో) చేయకండి. *(దారెఖుత్నీ)*[2]

**60వ అంశం:** విత్ర్ నమాజుల్లో ఖునూత్ ప్రార్థన - రుకూకు ముందు లేదా రుకూ చేసిన తర్వాత - రెండు విధాలుగానూ చేయవచ్చు

سُئِلَ أَنَسُ بْنُ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ عَنِ الْقُنُوتِ فَقَالَ: قَنَتَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بَعْدَ الرُّكُوعِ، وَفِي رِوَايَةٍ: قَبْلَ الرُّكُوعِ وَبَعْدَهُ، رواه ابن ماجه[1] (صحيح)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి)ని ఖునూత్ ప్రార్థన గురించి విచారించటం జరిగింది. అందుకాయన "దైవప్రవక్త (సల్లం) రుకూ తర్వాత ఖునూత్ ప్రార్థన చేశారని" చెప్పారు. వేరొక ఉల్లేఖనంలో ఆయన "దైవప్రవక్త (సల్లం) (ఖునూత్ ప్రార్థన) రుకూకు ముందు మరియు రుకూ తర్వాత - రెండు విధాలుగానూ చేశారని చెప్పారు.

*(ఇబ్నెమాజా-సహీహ్)*[3]

---

1) *అల్‌బానీగారి సహీహ్ సుననె నసాయి మొదటి సంపుటి 1606*

2) *అత్తాలీఖుల్ ముగ్నీ రెండో సంపుటి 25వ పుట*

3) *అల్‌బానీగారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 971వ హదీసు*

https://teluguislam.net



**61వ అంశం:** దైవప్రవక్త (సల్లం) హసన్ బిన్ అలీ (రజి)కు విత్ర్ నమాజులో పఠించే నిమిత్తం నేర్పించిన ఖునూత్ ప్రార్థన ఇది

عَنِ الْحَسَنِ بْنِ عَلِيّ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: عَلَّمَنِي رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ كَلِمَاتٍ أَقُوْلُهُنَّ فِي قُنُوْتِ الْوِتْرِ (اَللّٰهُمَّ اهْدِنِيْ فِيْمَنْ هَدَيْتَ، وَعَافِنِيْ فِيْمَنْ عَافَيْتَ، وَتَوَلَّنِيْ فِيْمَنْ تَوَلَّيْتَ، وَبَارِكْ لِيْ فِيْمَا أَعْطَيْتَ، وَقِنِيْ شَرَّ مَاقَضَيْتَ فَإِنَّكَ تَقْضِيْ وَلَا يُقْضٰى عَلَيْكَ، إِنَّهُ لَا يَذِلُّ مَنْ وَّالَيْتَ، وَلَايَعِزُّ مَنْ عَادَيْتَ، تَبَارَكْتَ رَبَّنَا وَتَعَالَيْتَ) رواه الترمذى وابوداود والنسائى وابن ماجه والدارمى[2] (صحيح)

హజ్రత్ హసన్ బిన్ అలీ (రజి) కథనం : విత్ర్ నమాజుల్లో పఠించే నిమిత్తం దైవప్రవక్త (సల్లం) నాకు ఈ ఖునూత్ ప్రార్థన నేర్పించారు.

"అల్లాహుమ్మహ్‌దినీ ఫీమన్ హదైత్, వ ఆఫినీ ఫీమన్ ఆఫైత్,
వ తవల్లనీ ఫీమన్ తవల్లైత్, వ బారిక్‌లీ ఫీమా ఆతైత్,
వఖినీ షర్రమా ఖజైత్, ఫ ఇన్నక తుఖ్‌జీ వలా
యుఖ్‌జా అలైక, ఇన్నహూ లాయుజిల్లు మన్ వాలైత్
వలా యయిజ్జు మన్ ఆదైత్, తబారక్‌త రబ్బనా వతఆలైత్".

దేవా! నాకు సన్మార్గాన్ని చూపించు. సన్మార్గంపై నడిచిన వారిలో చేర్చు. నాకు క్షేమాన్ని ప్రసాదించు. నీవు క్షేమం ప్రసాదించిన వారిలో నన్ను కూడా చేర్చు. నన్ను నీ మిత్రునిగా చేసుకొని నీ మిత్రవర్గంలో చేర్చు. నీవు అనుగ్రహించిన వరాలలో శుభాన్ని ప్రసాదించు. నీవు నిర్ణయించిన కీడు నుండి నన్ను కాపాడు. నిర్ణయం తీసుకునేవాడివి నీవే. నీకు వ్యతిరేకంగా నిర్ణయం గైకొనటం జరగదు. నీవు నీ మిత్రునిగా చేసుకున్నవాడు ఇక ఎన్నటికీ అవమానం పాలుకాడు. నీవు ద్వేషించిన వానికి ఎవరూ గౌరవాన్ని ప్రసాదించలేరు. మా ప్రభూ! నీవు శుభవంతుడవు. మహోన్నతుడవు.

*(తిర్మిజీ, అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా దారిమి-సహీహ్)*★

**62వ అంశం:** మరో మస్నూన్ ఖునూత్ ప్రార్థన ఇది :

عَنْ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ قَنَتَ فَقَالَ: أَللّٰهُمَّ إِنَّا نَسْتَعِيْنُكَ وَنَسْتَغْفِرُكَ وَنُثْنِيْ عَلَيْكَ الْخَيْرَ كُلَّهُ وَنَشْكُرُكَ وَلَا نَكْفُرُكَ، وَنَخْلَعُ وَنَتْرُكُ مَنْ يَّفْجُرُكَ. أَللّٰهُمَّ إِيَّاكَ نَعْبُدُ وَلَكَ نُصَلِّي وَنَسْجُدُ وَإِلَيْكَ نَسْعٰى وَنَحْفِدُ، نَرْجُوْ رَحْمَتَكَ وَنَخْشٰى عَذَابَكَ، إِنَّ عَذَابَكَ بِالْكُفَّارِ مُلْحِقٌ. رواه الطحاوى[1] (صحيح)

---

★ అల్‌బానీగారి సహీహ్ సునన్ ఇబ్నెమాజా మొదటి సంపుటి 967వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ ఉమర్ (రజి) ఖునూత్ ప్రార్థన ఈ విధంగా చేసేవారు :

"అల్లాహుమ్మ ఇన్నా నస్తయీనుక వ నస్తగ్ఫిరుక వనుస్నీ అలైకల్ ఖైర
కుల్లహూ వ నష్కురుక వలా నక్ఫురుక్, వ నఖ్లవు వ నత్ రుకు
మన్ యఫ్జురుక్. అల్లాహుమ్మ ఇయ్యాక నాబుదు వలక
నుసల్లీ వ నస్జుదు వ ఇలైక నస్ఆ వ నహ్ఫిదు, నర్జూ రహ్మతక
వ నఖ్షా అజాబక, ఇన్న అజాబక బిల్ కుఫ్ఫారి ముల్హిఖ్."

దేవా! మేము సహాయం కొరకు నిన్నే అర్థిస్తున్నాం. పాపాల్ల క్షమాపణ కోసం నిన్నే వేడుకుంటున్నాం. అన్ని విధాలా అత్యుత్తమ రీతిలో నిన్ను స్తుతిస్తున్నాం. నీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. మేము నీకు కృతఘ్నులం కాము. నీ పట్ల కృతఘ్నతా వైఖరికి పాల్పడే వారితో మేము సంబంధం పెట్టుకోము. వారిని వదలి వేస్తాము. దేవా! మేము నిన్నే ఆరాధిస్తున్నాం. నీ కొరకే నమాజ్ చేస్తున్నాం. నీ సన్నిధిలోనే మోకరిల్లుతున్నాం. కేవలం నీ మార్గంలోనే కృషి చేస్తున్నాం. నీ (ప్రసన్నత) కోసమే ఆరాటపడుతున్నాం. నీ కారుణ్యాన్ని ఆశిస్తున్నాం. నీ శిక్షకు భయపడు తున్నాం. నిశ్చయంగా నీ శిక్ష సత్య తిరస్కారుల మీద విరుచుకు పడి తీరుతుంది. (తహావీ-సహీహ్)[1]

**63వ అంశం:** మూడు రాత్రుల కంటే తక్కువ సమయంలో ఖురాన్ పారాయణం పూర్తి చేయటం అవాంఛనీయమైన విషయం

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرٍو رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ:
(لَمْ يَفْقَهُ مَنْ قَرَأَ الْقُرْآنَ فِيْ أَقَلَّ مِنْ ثَلَاثٍ) رواه ابوداود[2] (صحيح)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : మూడు రాత్రుల కంటే తక్కువ సమయంలో ఖురాన్ పారాయణం పూర్తి చేసేవాడు ఖురాన్‌ను అర్థం చేసుకోలేడు. (అబుదావూద్-సహీహ్)[2]

**64వ అంశం:** ఒకే ఒక రాత్రిలో మొత్తం ఖురాన్ పారాయణం చేయటం సంప్రదాయ విరుద్ధమైన పని

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: لَا أَعْلَمُ نَبِيَّ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَرَءَ
الْقُرْآنَ كُلَّهُ حَتَّى الصَّبَاحَ . رواه ابن ماجه[1] (صحيح)

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) (ఒకే రాత్రిలో) తెల్లవారే లోగా పూర్తి ఖురాన్ పారాయణం చేసినట్లు నాకయితే తెలియదు. (ఇబ్నెమాజా-సహీహ్)[3]

---

1) అల్బానీ గారి ఇర్వావుల్ గలీల్ రెండో సంపుటి 163-165 పుటలు

2) అల్బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 1242వ హదీసు

3). అల్బానీ గారి సహీహ్ సుననె ఇబ్నెమాజా మొదటి సంపుటి 1108వ హదీసు

https://teluguislam.net



**65వ అంశం :** దివ్యఖురాన్ పారాయణపు సజ్దాలో ఈ మస్నూన్ ప్రార్థనా వచనాలు పఠించాలి

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ فِي سُجُودِ الْقُرْآنِ بِاللَّيْلِ (سَجَدَ وَجْهِيَ لِلَّذِي خَلَقَهُ وَشَقَّ سَمْعَهُ وَبَصَرَهُ بِحَوْلِهِ وَقُوَّتِهِ) رواه أبوداؤد والترمذي والنسائي (صحيح)[۱]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) రాత్రిపూట నమాజు చేసినప్పుడు సజ్దాలో ఈ విధంగా ప్రార్థించేవారు:

"సజద వజ్హియ లిల్లజీ ఖలఖహూ వషఖ్ఖ సమ్అహూ వ
బసరహూ బి హౌలిహీ వ ఖువ్వతిహీ".

నా ముఖారవిందం తనను పుట్టించి తన శక్తి సామర్థ్యాలతో తనలో చెవులనూ, ముక్కుని తీర్చిదిద్దిన వాని ముందు మోకరిల్లింది.

(అబూదావూద్, తిర్మిజీ, నసాయి-సహీహ్)[1]

**66వ అంశం:** ఫర్జ్ నమాజులు మినహా ఇతర నఫిల్ నమాజుల్లో దివ్య ఖురాన్‌ను చూసి పారాయణం చేయవచ్చు

كَانَتْ عَائِشَةُ رَضِيَ اللهُ عَنْهَا يَؤُمُّهَا عَبْدُهَا ذَكْوَانُ مِنَ الْمُصْحَفِ. رواه البخاري[۳]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) బానిస గారయిన జక్వాన్ (రజి) ఖురాన్ చూసి చదువుతూ ఆమెకు ఇమామత్ చేసేవారు. (బుఖారీ)[2]

**67వ అంశం :** శ్రద్ధాసక్తులు ఉన్న మేరకు నఫిల్ నమాజులు చేయాలి, ఇబ్బంది లేక అలసట అనిపిస్తే వాటిని ఆపేయాలి

**68వ అంశం :** ఆరాధనల్లో సమతూకాన్ని పాటించాలి.

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (لِيُصَلِّ أَحَدُكُمْ نَشَاطَهُ وَإِذَا فَتَرَ فَلْيَقْعُدْ) متفق عليه[۱]

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు నఫిల్ నమాజుల్ని ఉత్సాహంగా ఉన్నప్పుడే చేయండి. అలసట కలిగితే (నమాజు ఆపి) కూర్చోండి. (బుఖారీ-ముస్లిం)[3]

---

1) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ మొదటి సంపుటి 1255వ హదీసు
2) కితాబుల్ అజాన్
3) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 448వ హదీసు

https://teluguislam.net



عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (خُذُوْا مِنَ الْأَعْمَالِ مَا تُطِيْقُوْنَ فَإِنَّ اللهَ لَا يَمَلُّ حَتَّى تَمَلُّوْا) متفق عليه

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మీ శక్తి సామర్థ్యాల మేరకే ఆరాధనలు చేయండి. ఎందుకంటే ఆరాధనలు చేసి చేసి మీరు అలసిపోతారేమోగాని ప్రతిఫలం ఇచ్చే విషయంలో దేవుడు మాత్రం అలసిపోడు. *(బుఖారీ-ముస్లిం)*[1]

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (يَا عَبْدَ اللهِ لَا تَكُنْ مِثْلَ فُلَانٍ كَانَ يَقُوْمُ اللَّيْلَ فَتَرَكَ قِيَامَ اللَّيْلِ. متفق عليه

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) తనకు ఈ విధంగా ఉపదేశించారు : అబ్దుల్లాహ్ ! నువ్వు ఫలానా మనిషి మాదిరిగా అయిపోకు. అతను (ఆరాధన నిమిత్తం) రాత్రిళ్లు నిద్రలేచేవాడు. ఆ తర్వాత అసలు నిద్రలేవటమే మానుకున్నాడు. *(బుఖారీ-ముస్లిం)*[2]



---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 812వ హదీసు*

*2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 717వ హదీసు*